## జాతకం

భారతదేశంలో వేదాంగమైన జ్యోతిష్య శాస్త్రం మానవులందరికీ అవసరమైన సహాయాన్ని చేస్తుంది. జ్యోతిష్యంలోని జాతక, ముహూర్త, సిద్ధాంత భాగాలే

# తిథి, వార, నక్షత్ర, యోగ, కరుణ ప్రయోజనం

మూడు భాగాలుగా విస్తరించి ప్రచారంలో వుంది. తరువాత వీనికి ప్రశ్న శకునాలనే భాగాలు చేరి పంచస్కంధ సమన్విత శాస్త్రంగా జ్యోతిష్యం అందరికీ శుభఫలితాలను అందిస్తుంది.

జ్యోతిష్య శాసత్రంలోని మూడు భాగాల్లో... 1. జాతక భాగం, భూత భవిష్యద్వర్తమాన రూపమైన త్రికాల విషయాలను తెలియజేస్తూ జీవనయాత్రకు తోడ్పడుతుంది. 2. ముహూర్త భాగం, కార్యసిద్ధిని శుభ ఫలాలను సమకూర్చి సహాయం చేస్తుంది. 3. సిద్ధాంత భాగం పంచాంగరూపంగా ఏర్పడి దైనందిన యాత్రలో అనేక విధాలుగా సహాయం చేస్తుంది.

ఈ భాగాలన్నీ కాలానికి సంబంధించినవి. సమయవేత్తలు కాలాన్ని వత్సరం, ఆయనం, ఋతువు, మాసం, పక్షం, దినం అని ఆరు విధాలుగా విభజించి ధర్మాచరణకు శ్రేయప్రాప్తికి మార్గాన్ని చూపినారు.

**వత్సరం – ఐదు విధాలు...**

చాంద్రావత్సరం, సౌరవత్సరం, సావన వత్సరం, నాక్షత్రవత్సరం, బార్హస్పత్య వత్సరం.

1. **చాంద్రవత్సరం:** శుక్లపాడ్యమి మొదలు దర్శానాంతాలైన చైత్రాదిమాసాలు 12 కలదై 354 రోజులు కలిగినది. ఈ చాంద్రవత్సరం ప్రభవాది అరవై మాసాలు కలిగి ఉంటుంది.

2. **సౌరవత్సరం:** అనగా మేషాది ద్వాదశ రాశుల్లోంచి రవి సంక్రమణం వల్ల ఏర్పడి 365 రోజుల ప్రమాణం కలిగినది.

3. **సావన వత్సరం:** అనగా మాసానికి ముప్పది రోజుల చొప్పున 360 రోజులు కలిగినదై ఉంటుంది. ఇది యుగమన్వంతాది విభాగక్రమాన్ని తెలియజేస్తుంది.

4. **నాక్షత్ర వత్సరం:** అనగా అశ్విని మొదలు 360 రోజులు కలిగి ఉంటుంది. ఇది యుగమన్వంతాది విభాగ క్రమానిన తెలియజేస్తుంది.

5. **బార్హస్పత్య వత్సరం:** అనగా మేషాది రాశుల్లో బృహస్పతి (గురు గ్రహం) సంచారం వల్ల ఏర్పడి 361 రోజుల కలిగి వుంటుంది.



**ఆయనం రెండు విధాలు...**

1. **ఉత్తరాయణం:** అనగా సూర్యుని మకర సంక్రమణం మొదలు ఆరు రాశుల్లో సంచారం వల్ల ఏర్పడేది. ఆ సమయంలో భూమధ్య రేఖకు ఉత్తరంగా సూర్యసం చారం కనిపిస్తుంది.

2. **దక్షిణాయనం:** అనగా సూర్యుని కర్కాటక సంక్రమణం మొదలు ఆరు రాశుల్లో సంచారం వల్ల ఏర్పడేది. ఆ సమయంలో భూమధ్యరేఖకు దక్షిణంగా సూర్యసంచారం కనిపిస్తుంది.

**ఋతువులు రెండు విధాలు...**

1. **సౌరం:** సూర్యుని రాశిద్వయ సంచారం వల్ల ఏర్పడి వసంతాది ఆరునామాలు కలిగినది.

2. **చాంద్రం:** చైత్రాది మాసద్వయ రూపమై వసంత, గ్రీష్మాది ఆరుపేర్లు కలిగనది.

**మాసం – నాలుగు విధాలు...**

1. **చాంద్రమానం:** శుక్లపాడ్యమి మొదలు దర్శాంతంగాని కృష్ణ పాడ్యమి మొదలు పూర్ణిమాతంగాని అని చాంద్రమానం రెండు విదాలుగా ఉంది. అది చైత్ర, వైశాఖాది నామాలు కలిగి ఉంటుంది.

2. **సౌరమానం:** సూర్యుని మీనరాశి సంక్రమణం నుండి ప్రారంభమయ్యేదని కొందరు, సూర్యుని మేష రాశి సంక్రమణం నుండి ప్రారంభమయ్యేదని కొందరు, మేష, వృషభాది మాసాలుగా చెపుతున్నారు.

3. **సావనమాసం:** ముప్పది దినములు కలిగినది.

4. **నాక్షత్రమాసం:** చంద్రుడు అశ్విని మొదలు 27 నక్షత్రాలలో సంచరించే కాలం.

**పక్షం – రెండు విధాలు...**

శుక్లపాడ్యమి నుండి పూర్ణిమాంతం పక్షం.

1. **శుక్లపక్షం:** శుక్ల పాడ్యమి నుండి పూర్ణిమాంతం పక్షం.

2. **కృష్ణపక్షం:** బహుళ పాడ్యమి నుండి దర్శాంత పక్షం.

**దినం అంటే?**

అరవై ఘడియల కాలం. అది సూర్యోదయం మొదలు తిరిగి సూర్యోదయం వరకు ఉన్న కాలం. ఈ విధంగా ఆరు విధాలుగా కాలాన్ని తెలియజేయటానికి ప్రవర్తించేది పంచాంగం.

ఇది మానవులకు కల్పవృక్షం వంటిది. అటువంటి పంచాంగాన్ని వివరాలతో, విశేషాలతో తెలియజేయడానికి మార్గం ఈ క్రింది విధంగా ఉంటుంది.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....................................

పుట్టిన తేదీ : ....................................

పుట్టిన సమయం : ..............................

పుట్టిన ఊరు (మండలం) : ...................

ప్రశ్న : ....................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

## 12-04-2015 నుండి 18-04-2015 రాశిఫలం



**మేషం: Aries** ( అశ్విని, భరణి, కృత్తిక – 1) భార్య మూలంగా ధనలాభం. ఋణాలు వసూలు అవుతాయి. కులాంతర వివాహం గాని, అన్య స్త్రీలతో పరిచయం గాని ఏర్పడుతుంది. పిల్లల నుండి సహకారం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. చిరకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతాయి.



**వృషభం: Taurus** (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2): శత్రువులపై విజయం సాధిస్తారు. కోర్టు, ఋణ సమస్యలు పరిష్కారం అవుతాయి. కుటుంబ సభ్యులతో ఎడబాటు వస్తుంది. భార్యాభర్తల మధ్య మనఃస్పర్థలు పెరిగి ఎడబాటు వస్తుంది. మీతో కలిసి పనిచేసే ఒక స్త్రీ మీకు అన్ని విధాలా సహకరిస్తుంది.



**మిథునం: Gemini** (మృగశిర –3,4, ఆదాయం కంటే ఖర్చులు పెరుగుతాయి. అయితే ఏదోవిధంగా ధనం చేతికి అందుతుంది. బాధ్యతలు నిర్వహించడంలో జాగ్రత్త వహించడం మంచిది. ఆదాయప్రాప్తికి కొత్త మార్గాలు అన్వేషిస్తారు. స్థిరచరాస్తుల వలన లాభం కలుగుతుంది.



**కర్కాటకం: Cancer** (పునర్వసు –4,) గృహావసరాలకు విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మీ కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం రావడం వలన మీపై ఆర్థిక భారం తగ్గుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు సంబంధం లేని గొడవలలో ఇరుక్కుంటారు. మేథావులతో కలిసి ముఖ్యమైన విషయాలు చర్చిస్తారు.



**సింహం: Leo** (ముఖ, పుబ్బ, ఉత్తర –1): అధికారంలో వున్న స్త్రీలతో విరోధం వస్తుంది. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం వున్నది. విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొన్ని పనులు మధ్యలో ఆగినప్పటికీ తిరిగి ప్రయత్నం చేస్తే పూర్తవుతాయి.



**కన్య: Virgo** ( ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2): పెద్దపెద్ద విదేశీ సంస్థలలో ఉద్యోగం వస్తుంది. స్థిరాస్తులు కొనుటకు కావలసిన ఏర్పాట్లు చేసుకుంటారు. విద్యార్థులు విద్యలో మంచి ప్రతిభ చూపిస్తారు. స్త్రీలతో స్నేహం ఏర్పడుతుంది. క్రమమార్గముల ద్వారా ఆదాయం ఏర్పడుతుంది.



**తుల: Libra** (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3): నూతన అవకాశాలు వస్తాయి. సమాజసేవలో పాల్గొంటారు. వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. గృహ అలంకరణకు విలువైన వస్తువులు కొంటారు. స్త్రీలు నూతన వస్త్ర, సువర్ణాభరణాలు ఏర్పరుచుకుంటారు. ప్రేమికులు వివాహ విషయంలో ఒక అంగీకారానికి వస్తారు.



**వృశ్చికం: Scorpio** (విశాఖ –4 కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. నూతన స్త్రీలతో పరిచయం కలుగుతుంది. విదేశీ ప్రయాణాలు లేదా దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. విందు, వినోదాల పేరుతో ఎక్కువ ధనం ఖర్చు చేయవలసి వస్తుంది.



**ధనుస్సు: Sagittarius** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1): వ్యక్తిగత హోదా పెరుగుతుంది. ఇంటాబయటా పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. బంధుమిత్రులను పరుష పదజాలంతో దూషిస్తారు.



**మకరం: Capricorn** దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. వైద్యసంబంధ ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యులు దూరం అవుతారు. విద్యార్థులు చదువులో వెనుకబడతారు. ప్రభుత్వం వారికి చెల్లించవలసిన పన్నులు చెల్లిస్తారు. ఋణాల నుండి విముక్తి లభిస్తుంది.



**కుంభం: Aquarius** స్త్రీలతో విరోధం, దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. అధికారులతో శత్రుత్వం, భార్యకు అనారోగ్యం, కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. దైవసంబంధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు. ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న మిత్రునికి సహాయం చేస్తారు.



**మీనం: Pisces** (పూర్వాభాద్ర –4,) బాధ్యతలు పెరుగుతాయి. స్త్రీకి సంబంధించిన వ్యవహారాలలో ఖర్చులు ఎక్కువగా వుంటాయి. సకాలంలో రావలసిన ధనం చేతికి అందుట వలన మీ అవసరాలు తీరుతాయి. వివాహ శుభకార్యాలు నిశ్చయం అవుతాయి.

డా।। ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు, ఫోన్: 8143383814. www.padmamukhi.com